గ్యార్వీ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 25 : పరిగి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గల దర్గా వద్ద ఆర్టీసీ ఉద్యోగులు గ్యార్వీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోలోని గ్యారేజ్ నుంచి దర్గా వరకు ఊరేగింపు జరిపి దర్గా వద్ద గ్యార్వీ చేశారు. గ్యార్వీని పురస్కరించుకొని ఆర్టీసీ ఉద్యోగులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ ప్రార్థనల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయ కులు రవికుమార్, తాహెర్‌అలీ, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మత్స్యకారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్లాపూర్ ప్రాజెక్టులో చేపపిల్లలను వదులుతున్న అధికారులు

తాండూరు రూరల్, అక్టోబర్ 25 : మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకన్న అన్నారు. శుక్రవారం తాండూరు మండలంలోని అల్లాపూర్ ప్రాజెక్టులో 78 వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం నిధులు అధికంగా కేటాయించిందన్నారు. మర్కెట్లో చేపలకు బాగా డిమాండ్ ఉందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవీజన్ మత్స్యశాఖ అధికారి సౌజన్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, డైరెక్టర్ కట్టెల జర్నప్ప ముదిరాజ్, పండ్ల భీమప్ప, రాము తదితరులు ఉన్నారు.

యాలాల: మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జుంటుపల్లి ప్రాజెక్టులో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి. తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డిలతో కలసి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లలను ఒదిలారు. కార్యక్రమంలో అగ్గనూరు మాజీ సర్పం చ్ బీమప్ప, జిల్ల అధికారి వెంకటయ్య, డివిజనల్ అధికారి సౌజన్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, అక్టోబర్ 25 : గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలో ఎంఆర్ఆర్ నిధుల ద్వారా రూ. కోటి 36 లక్షలతో 2.8 కిలో మీటర్లు మేరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడినాక జిల్లాలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా నిర్మాణాత్మకమైన పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి సంక్షేమంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కడుమూరు ఆనందం, పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, పెంటయ్య, నాయకులు కాటం రామచంద్రయ్య, సీతారాంరెడ్డి, భాస్కర్, వెంకటదాసు, అంబటి రాజు, చిన్న నారాయణ, నర్సింలు, జిలాని పాల్గొన్నారు.



వికారాబాద్, అక్టోబర్ 25 : వికారాబాద్ రాజీవ్ నగర్ కాలనీ సమీపంలోని ప్రభుత్వ వంద పడకల దవాఖాన నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించారు. జరుగుతున్న పనులను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. వారి వెంట ఆర్డీవో వాసుచంద్ర, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

స్త్రీ విద్యతోనే సమాజం అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాములు

బంట్వారం, అక్టోబర్ 25: స్త్రీ విద్యతోనే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో రాములు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు స్వరూప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఒక ఇంటిలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లు ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. మహిళల చదువుతో సమాజంలో ఉన్న రుగ్మతలు, దురాచారాలు రూపు మాపేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి మహిళ తన కుటుంబంలోని వ్యక్తులు మద్యానికి బానిస కాకుండా చూస్తే, ఇక గ్రామాల్లో మద్యం దుకాణాలు ఉండవన్నారు. మహిళ సంఘాలు తలుచుకుంటే ఏదైన సాధిస్తారనేందుకు చాలా ఉదాహారణలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం దేవయ్య, ఏపీవో సుధాకర్, ఎంపీవో నాగరాజ్, ఎంఈవో వెంకటేశ్వర్‌రావు, సీసీలు ప్రకాశ్‌గౌడ్, మశ్చందర్, అనసూయ, అరున్‌కుమార్, లక్ష్మయ్య, నర్సింహులు ఆయా గ్రామాల వీవోలు తదితరులు పాల్గొన్నారు.

పరిగి మార్కెట్ చైర్మన్‌గా పరశురాంరెడ్డి ?

పరిగి, అక్టోబర్ 25: పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన్నగారి పరశురాంరెడ్డి పేరును స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఖరారు చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై చర్చించారు. ఈ సందర్భంగా పరిగి మం డలం సయ్యద్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన్నగారి పరశురాంరెడ్డి పేరును ప్రకటించినట్లు తెలిసింది. పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని పరిగి, దోమ, పూడూరు మండలాలకు చెందిన సుమారు 14 మంది ఆశించారు. ఆశావహులతో ఇటీవల బ్లాక్ వన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్దాంతి పార్థసారథి సమావేశం నిర్వహించి, వారి వివరాలను సేకరించి స్థానిక ఎమ్మెల్యేకు అందజేశారు. ఆశావహులు మార్కెట్ చైర్మన్‌గా తమకు అవకాశం కల్పించాలని స్వయంగా ఎమ్మెల్యేను సైతం కలిసి కోరారు. పార్టీకి తాము చేసిన సేవలు గుర్తు చేశారు. ఇదిలావుండగా పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగు తున్న భూమన్నగారి పరశురాంరెడ్డికి చైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు తెలిసింది. పరిగి మండలానికి చైర్మన్ పదవి లభించనుండడంతో వైస్ చైర్మన్ పదవి పూడూరు లేదా దోమ మండలాల వారిని వరించే అవకాశం ఉన్నది. తమకు పదవి దక్కదని తెలియ డంతో ఆశావహులలో కొందరు అసంతృప్తికి గురవగా శుక్రవారం వారిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. వైస్ చైర్మన్, డైరెక్టర్ల పేర్లు ఖరారు చేసి ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపించనున్నారు.

దాతలూ..ఆదుకోండి

కులకచర్ల, అక్టోబర్ 25: వికారాబాద్ జిల్లా కొత్తపల్లి తండాకు చెందిన సభావత్ సంగీత నీట్‌లో ఎస్టీకోటలో 203 ర్యాంకు సాధించి నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. కొత్తపల్లితండాకు చెందిన సభావత్ తావుర్యానాయక్, రుక్మిణీబాయి నిరుపేద కుటుంబానికి చెందిన వారు. వారి కూతురును కష్టపడి చదివించారు. దీంతో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ కూడా వచ్చింది.కాని మెడికల్ కళాశాలలో అడ్మిషన్ పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. దాతలు సహాయం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సహాయం అందించదలచిన దాతలు 7075440407 సంప్రదించాల్సిందిగా తెలిపారు.

సురక్షిత నీటిని సరఫరా చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శంకర్‌నాయక్

తాండూరు రూరల్, అక్టోబర్ 25: గ్రామీణ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని తాండూరు డీఎల్పీవో శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వాటర్ మెన్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి కుళాయిలు, వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాటర్‌మెన్స్‌దన్నారు. వాటర్ ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ వేయా లన్నారు. గ్రామాల్లో పైపులు లీకేజీలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో నీటిని సరఫరా చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రఎంపీడీవో విశ్వప్రసాద్, ఏఈ సాయిప్రణీత్, ఇన్‌ఛార్జీ ఎంపీవో ఆనంద్‌రావు తదితరులు ఉన్నారు.

సమన్వయంతో పని చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ డీఈఈ సుబ్రహ్మణ్యం

పూడూరు, అక్టోబర్ 25 : గ్రామాల్లోని తాగునీటి సరఫరా సహాయకులు సమన్వయంతో పనిచేసి సమయానికి తాగునీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ డీఈఈ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల కేంద్రంలో 31 గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకుల నాలుగు రోజుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని మంచినీటి సరఫరా సహాయకులు హ్యాండ్ పంపులు మరమ్మతు చేసేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హ్యాండ్ పంపు ప్లాట్‌ఫామ్ నిర్మాణం, పంపు మరమ్మతులపై, పైప్ లైన్ జైంట్ చేసేలా ట్రైనింగ్ ఆఫీసర్ మహిపాల్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రిడ్డు ఏ ఈ విపుల్ ఎంపీడీవో పాండు, ఎంపీఓ సుందర్ తదితరులు ఉన్నారు.

పశుగణన వివరాల సేకరణ

వికారాబాద్, అక్టోబర్ 25 : ఆల్ ఇండియా 21 వ పశుగణనలో భాగంగా శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో వెంకటాపూర్ తండాలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సదానందం ప్రారంభించారు. ఇందులో భాగంగా పశువుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో పశువులు ఉన్న ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్ , జిల్లా ఎనుమారేటర్ సాహితి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

పరిగి, అక్టోబర్ 25 : శ్రీ సత్యసాయి సేవా కేంద్రం రంగాపూర్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిగి మండలం బసిరెడ్డిపల్లిలోనిని గోశాలలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది. 50 లేగదూడలకు నట్టల నివారణ మందు వేశారు. అలాగే రెండు పశువులకు ప్రత్యేక చికిత్స జరిపారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ పశువైద్య కేంద్రం వైద్యాధికారి ఆనంద్, సిబ్బంది, సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్‌పత్రాలు అందజేత

లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేస్తున్న నాయకులు

కులకచర్ల, అక్టోబర్ 25 : ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చాపల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి స్వామి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మండల యూత్ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోటీ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

కొడంగల్, అక్టోబర్ 25: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాల్లో భాగంగా చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పోస్టర్ విడుదల చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ ఈ ప్రతిభా పరీక్షలో 8.9.10వ తరగతుల విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు.

లిటిల్ బడ్డీ స్కూల్‌కు నోటీసులు

పరిగి, అక్టోబర్ 25 ః గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న పరిగిలోని లిటిల్ బడ్డీ స్కూల్‌కు శుక్రవారం మండల విద్యాధికారి గోపాల్ నోటీసులు ఇచ్చారు. పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు సైతం లేకుండా పాఠశాల కొనసాగుతున్నది. ఓపెనింగ్ పర్మిషన్‌కు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించేందుకు మూడు రోజులు గడువు ఇస్తూ, అంతలోపు సరైన పత్రాలు అందజేయాలని సూచించారు. లేనియెడల జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు పాఠశాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈవో పేర్కొన్నారు.

వికారాబాద్, అక్టోబర్ 25 : వికారాబాద్ పట్టణ గ్రంథాలయం సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం గేట్ ముందు అనధికారికంగా ఏర్పాటు చేసిన పండ్ల దుకాణా వల్ల విగ్రహం కనిపించడం లేదు. దీంతో భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి నేతృత్వంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, మున్సిపల్ కమిషనర్‌కు పండ్ల దుకాణలను తొలగించాలని వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ , వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు వెంకట్, వికారాబాద్ జిల్లా ఆఫీస్ సెక్రటరీ వెంకట్ తదితరులు ఉన్నారు.

పులి కాదు.. హైనా.. ఆందోళన వద్దు

కొడంగల్, అక్టోబర్ 25 : మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలో పులి సంచరిస్తున్నట్లు స్థానిక అటవీ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించారు. దాంతో శుక్రవారం అధికారులు సంచరించి పంటపొలాలతో పాటు అటవీ ప్రాంతంలో ముమ్మర పరిశీలన చేపట్టారు. అడవి పందుల కళేబరాలు, పాదాల ముద్రలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో సంచరిస్తున్నది పులి కాదని, హైనాగా గుర్తించినట్లు పేర్కొన్నారు ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని భరోసా కల్పించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పట్నం మహేందర్‌రెడ్డి

యాలాల, అక్టోబర్ 25: యాలాల మండలానికి చెందిన సీనియర్ నాయకుడు నాగారం పాండు తల్లి ఇటీవల మృతి చెందారు. మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తమ రావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, అగ్గనూరు మాజీ సర్పంచ్ భీమప్ప ఉన్నారు.

రైతులపై లాఠీచార్జి అమానుషం

దౌల్తాబాద్, అక్టోబర్ 25:దుద్యాల మండలంలోని రోటిబండ తండా రైతులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం అమానుషం అని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఫార్మాకంపెనీలకు బల వంతంగా నిరుపేదల భూములు లాక్కోవడం మంచిదికాదన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో ప్రజాభిప్రాయం సేకరణ చేయడంతో పాటు అవగహన కల్పించిన అనంతరం భూములు తీసుకోవాలని సూచించారు. రైతులు నాలుగు నెలలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్ సర్కార్

కులకచర్ల, అక్టోబర్ 25 : గిరిజనులపై కాంగ్రెస్ సర్కార్ వివక్ష చూపు తున్నదని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో అధిక జనాభ కలిగిన కులకచర్ల మండలంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిజనులకు ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. అలాగే మంత్రి వర్గంలో గిరిజన సంక్షేమ మంత్రిగా ఇప్పటివరకు నియమించక పోవడం బాధాకరమన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ బాగా బుద్ధి చెప్పిందన్నారు.

ఇద్దరు బైండోవర్

యాలాల,అక్టోబర్ 25: మండల పరిధిలోని భానాపూర్ గ్రా మంలో నాటుసారా విక్రయిస్తున్న వర్త్య శ్రీనివాస్, ఆయన భార్య మణిబాయిలను అదుపులోకి తీసుకొని ఎమ్మార్వోకు బైండోవర్ చేశారు.

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333093.
-NT-98842

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Amgoth Ramulu S/o Amgoth Mansingh, age 51 years, Occ: Business, R/o H.No.4- 98/8, Dirsampally village, Doma mandal, Vikarabad Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot bearing No.75, admeasuring 102.5 Sq. Yrds., within the land in Sy. No.202, situated at Parigi village sivar, Parigi mandal, Vikarabad Dist., which is bounded as under, **East:** Plot No.80, **West:** Road, **North:** Survey number, **South:** Plot No.76.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mucharla Mahesh S/o Mucharla Sudhakar, age 28 years, Occ: Business, R/o H.No.1-25/1, Karelli village, Dharur mandal, Vikarabad Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot bearing No 35, admeasuring 100 Sq. Yrds, within the land in S No.384, situated at Parigi village sivar, Parigi mandal, Vikarabad Dist., which is bounded as under, **East:** 20 Ft wide road, **West:** Plot No.36, **North:** Teachers colony, **South:** Plot No.34
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

IN THE COURT OF THE PRINICPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT:: IBRAHIMPATNAM
I.A. NO. 472 OF 2024
IN
O.S. NO. 176 OF 2021
Between:
Chintapalli Hari Chandra Reddy ... Petitioner/Plaintiff
And
Chintapalli Anji Reddy & others .. Respondents/Defendants
To,
1). Chintapalli Mangamma W/o. Late Jangaiah , Aged about 50 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
2). Chintapalli Mahesh S/o. Late Jangaiah, Aged about 28 years, occ: Agriculture, R/o Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S
3). Chintapalli Mamatha D/o. Late Jangaiah, Aged about 30 years, occ: House-wife, R/o.Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
4). Chintapalli Mounika D/o. Late Jangaiah, Aged about 29 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
5). Chintapalli Manisha D/o. Late Jangaiah, Aged about 26 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal, Mandal, Ranga Reddy District, T.S.
6). Chintapalli Manasa D/o. Late Jangaiah, Aged about 20 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
.. Respondents/proposed Defendant No. 9 to 14
Please take notice that, the Petitioner/Plaintiff has filed the I.A. No. 472 of 2024 in O.S. No.176 of 2021 before the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam against Respondents/proposed Defendant No. 9 to 14 and the above matter is posted to 28-10-2024 at 10.30 A.M for your appearance in the above said Suit, if, you fail/s to attend the above Court on the above said date, the matter will be heard and decided against you Respondent/proposed Defendant No. 9 to 14.
// BY ORDER OF THE COURT//
Sd/- **J.RAJESWAR,** Advocate
H.No. 20-112/A, Road No.4, sharada Nagar, Ranga Reddy, Dist. Hyderabad, Pin-500060
Dated: 25-10-2024, Place: Hyderabad.

IN THE COURT OF THE PRINICPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT :: IBRAHIMPATNAM
I.A. NO. 473 OF 2024
IN
O.S. NO. 176 OF 2021
Between:
Chintapalli Hari Chandra Reddy ... Petitioner/Plaintiff
And
Chintapalli Anji Reddy & others .. Respondents/Defendants
To,
1) Chintapalli Mangamma W/o. Late Jangaiah , Aged about 50 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
2). Chintapalli Mahesh S/o. Late Jangaiah, Aged about 28 years, occ: Agriculture, r/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
3). Chintapalli Mamatha D/o. Late Jangaiah, Aged about 30 years, occ: House-wife, r/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
4). Chintapalli Mounika D/o. Late Jangaiah, Aged about 29 years, occ: Agriculture, r/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
5). Chintapalli Manisha D/o. Late Jangaiah,Aged about 26 years, occ: Agriculture, r/o. Cheeded Village, Mancha! Mandal, Ranga Reddy District, T.S.
6). Chintapalli Manasa D/o. Late Jangaiah, Aged about 20 years, occ: Agriculture, r/o. Cheeded Village, Mancha! Mandal, Ranga Reddy District, T.S.
.. Respondents/ proposed Defendant No. 9 to 14
Please take notice that, the Petitioner/Plaintiff has filed the I.A. No. 473 of 2024 in O.S. No.176 of 2021 before the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam against Respondents/proposed Defendant No. 9 to 14 and the above matter is posted to 28-10-2024 at 10.30 A.M for your appearance in the above said Suit, if, you fail/s to attend the above Court on the above said date, the matter will be heard and decided against you Respondent/proposed Defendant No. 9 to 14.
// BY ORDER OF THE COURT//
Sd/- **J.RAJESWAR,** Advocate
H.No. 20-112/A, Road No.4, sharada Nagar, Ranga Reddy, Dist. Hyderabad, Pin-500060
Dated: 25-10-2024, Place: Hyderabad,

IN THE COURT OF THE PRINICPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT :: IBRAHIMPATNAM
I.A. NO. 430 OF 2024
IN
O.S. NO. 176 OF 2021
Between:
Chintapalli Hari Chandra Reddy ...Petitioner/Plaintiff
And
Chintapalli, Anji Reddy & others .. Respondents/Defendants
To,
1). Chintapalli Mangamma W/o. Late Jangaiah, Aged about 50 years, occ: Agriculture, R/o Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
2). Chintapalli Mahesh S/o. Late Jangaiah, Aged about 28 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal, Mandal, Ranga Reddy District, T.S.
3). Chintapalli Mamatha D/o. Late Jangaiah, Aged about 30 years, occ: House-wife, R/o. Cheeded Village, Mancha! Mandal, Ranga Reddy District, T.S.
4). Chintapalli Mounika D/o. Late Jangaiah, Aged about 29 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S.
5). Chintapalli Manisha D/o. Late Jangaiah, Aged about 26 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy Distnct, T.S.
6). Chintapalli Manasa D/o. Late Jangaiah, Aged about 20 years, occ: Agriculture, R/o. Cheeded Village, Manchal Mandal, Ranga Reddy District, T.S. ..
..Respondents/proposed Defendant No. 9 to 14
Please take notice that, the Petitioner/Plaintiff has filed the I.A. No. 430 OF 2024 in O.S. No.176 of 2021 before the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam against Respondents/proposed Defendant No. 9 to 14 and the above matter is posted to 28-10-2024 at 10.30 A.M for your app